ఆర్.సి.నెం 7902/సి3/2016

జిల్లా విద్యాశాఖాధికారి వారికార్యాలయము,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా
తేది: 06-05-2017

## పత్రికా ప్రకటన

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, మార్చి-2017 ఫలితాలు తేది 06-05-2017న విడుదల చేయడం జరిగినది. సదరు పరీక్షలకు 33592 మంది హాజరుకాగా 31846 మంది ఉత్తీర్ణతను సాధించారు. జిల్లా ఉత్తీర్ణతా శాతము 94.80 బాలురు 17386 మంది హాజరుకాగా అందులో 16508 మంది ఉత్తీర్ణతను సాధించారు. బాలుర ఉత్తీర్ణతా శాతము 94.95. బాలికలు 16206 మంది హాజరుకాగా 15338 మంది ఉత్తీర్ణతను సాధించారు. బాలికల ఉత్తీర్ణతా శాతము 94.64. ఈ పరీక్షల యందు జిల్లాలో అన్ని యాజమాన్యాల పాఠశాలల యందు 1008 మంది విద్యార్థులు 10/10 జి.పి.ఎ. పాయింట్లను సాధించినారు.

పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, మార్చి-2017 నందు హాజరైన వారి జవాబు పత్రము యొక్క జెరాక్స్ కాపి కావలసిన విద్యార్థులు, సదరు అప్లికేషను ను **www.bseap.org** వెబ్ సైట్ నందు డౌన్ లోడు చేసికొనుట గాని లేదా జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి కార్యాలయము నందు పొంది, దాని యందలి వివరములన్నియూ పూర్తి చేసి, హాల్ టిక్కెట్టు జెరాక్స్ కాపి, డూప్లికేటు మార్కుల జాబితా లను జతచేసి, సదరు అప్లికేషను పై ఒక పాస్ పోర్టు సైజు ఫోటోను అంటించి దానిని సంబంధిత ప్రధానోపాధ్యాయులు చేత అటెస్టేషన్ చేయించవలెను ఒక సబ్జెక్టుకు రూ 1000/- చొప్పున చలానా కట్టి దాని కాపీని జత చేసి జిల్లా విద్యాశాఖాధికారి, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారి కార్యాలయము నందు తే 20-05-2017 ది సాయంత్రం 05.00 గంటలు లోగా సంబంధిత ప్రధానోపాధ్యాయులు ద్వారా అప్లై చేసుకొన వచ్చును. ప్రతి విద్యార్థి వేరు వేరుగా చలానా కట్టవలెను గ్రూపు చలానాలు స్వీకరించబడవు. పూర్తిగా నింపని అప్లికేషన్లు స్వీకరించబడవు. మార్కులు కొరకు రీకౌంటింగ్ పెట్టుకొను విద్యార్థులు ఒక సబ్జెక్టుకు రూ 500/- చొప్పున చలానా కట్టి సదరు అప్లికేషను నేరుగా సంచాలకులు, ప్రభుత్వ పరీక్షలు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారికి తేది 20-05-2017 లోగా సమర్పించవలెను. డి.డి. లు స్వీకరించబడవు.

పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు, జూన్-2017 నకు హాజరగు విద్యార్థులు క్రింద తెలిపిన విధముగా సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తేది 29-05-2017 లోగా పరీక్ష రుసుమును చెల్లించవలెను. సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు చెల్లించిన పరీక్ష రుసుమును తేది 30-05-2017 లోగా చలానా రూపములో జమ చేసి, సదరు నామినల్ రోల్సును Computer Extracts తో కలిపి తేది. 01-06-2017 ది లోగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయమందు సమర్పించవలెను.

పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు తేది.14.06.2017 నుంచి 28.06.2017 వరకు ఉదయం 9.30 గం. నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు జరుగునని సంచాలకులు, ప్రభుత్వ పరీక్షలు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారు తెలిపినారు.

జిల్లా విద్యాశాఖాధికారి,
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

నకలు
అన్ని దిన పత్రికలకు